# కోతి చేష్టలు - ప్రాణహాని

అనగనగా ఒక ఊర్లో వడ్రంగి వాడు ఉండేవాడు. అదే ఊర్లో ఒక కోతుల గుంపు కూడా ఉండేది. ఇక కోతులు అంటే వాటి అల్లరి అవీ చెప్పక్కరలేదు కదా. చాలా అల్లరి చేస్తూ ఉండేవి. సరే మన వడ్రంగి వాడు ఒక రోజు మధ్యాహ్నం పూట భోజనానికి వెడుతూ, తన పనికి ఉపయోగపడుతూ ఉన్న చెక్క దూలాన్ని పెడిగా చీల్చి మేకులు కొట్టి అది దగ్గరికి రాకుండా వదిలిపెట్టి , భోజనం చేసి వచ్చాక ఆ దూలం సంగతి చూద్దాము అని వెళ్ళిపోయాడు.

ఇక అదే సమయంలో మన కోతుల గుంపు అక్కడికి వచ్చింది. కోతులు అంటేనే అల్లరి కదా.. మరి తమ ఆట పాటలు అవీ మన వడ్రంగి వాడి కొట్లో మొదలుపెట్టాయి. అలా ఆడుతూ ఒక కోతి చీల్చి ఉన్న దూలం మధ్యలో కాల్లు పెట్టి మధ్యలో ఉన్న మేకుల్ని సరదాగా తీసి అవతల వేసింది. ఇంకేముంది చటుక్కున ఆ దూలం దగ్గరకి అయిపోయి , మన కోతి గారు అందులో ఇరుక్కుని చచ్చిపోయింది.

## మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?

### జోలి మాలిన పనికి ఎప్పుడూ పోరాదు. అనవసరంగా ఇతరుల పనుల్లో వేళ్ళు పెట్టకూడదు..అదీ సంగతి

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kathalu, Telugu lo china pillala kosam neeti kathalu, telugu short stories, Koti chestalu katha.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com